
# అవకాశం కల్పించండి అభివృద్ధి చేస్తా





### పడకల్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రచారం చివరి రోజు కావడంతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి గ్రామంలోని వివిధ వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత సంవత్సరాల నుండి మాకు ఎలాంటి హోదా లేకుండా గ్రామంలో దేవాలయాలతో పాటు , ప్రజలకు త్రాగు నీటి సౌకర్యం, అండర్ డ్రైనేజీలు, గ్రామానికి బీటీ రోడ్డు, గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు మరియు పాఠశాలలో విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను కల్పించడం జరిగిందని వారు అన్నారు. అభివృద్ధి పనులకు కృషి చేయడం తమ ముఖ్య లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి అన్నారు.ప్రచార కార్యక్రమంలో గ్రామస్తుల నుంచి అనూహ్య స్పందన తో పాటు ఇంటింటికీ తిరుగుతూ, తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకుంటూ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కచ్చితంగా అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చాను అన్నారు. గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని, గ్రామ సమస్యను పరిష్కరిస్తానని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇస్తున్నారు. మాటతీరు, ప్రజలతో మమేకమయ్యే తీరు యువతతో పాటు భారీ ఎత్తున మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి కే సాధ్యమని వారినే సర్పంచి గా గెలిపించుకుంటామని గ్రామస్తులు చెబుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి





### సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రచారం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రెండవ విడత ప్రచారం చివరి రోజున కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తలకొండ పల్లి మండలాల్లో పర్యటించారు.పడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అధికారంలో ఉండి గ్రామాలలో అభివృద్ధి చేసే బాధ్యత మాపై ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, కావున ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారని, సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అందరూ గెలవబోతున్నారని అన్నారు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్,వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంథని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఆర్ల నాగరాజు?



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి/మంథని, డిసెంబర్ 12 :** స్థానిక సంస్థలకు మొదటి విడతలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మంథని మండలంలో 35 గ్రామ పంచాయతీలు ఉండగా 27 సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో మంథని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజును ప్రతిపాదించినట్లు సమాచారం. నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా నాగరాజుని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## సర్పంచ్ ఉప-సర్పంచ్ లను అభినందించి సన్మానించిన ద్యాప నిఖిల్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని రేవల్లి సర్పంచ్ బంగారు, ఉప సర్పంచ్ ఆయూబ్ పాష ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి అభినదించి ఘనంగా సన్మానించారు.

# విజయం వైపు మమత తిరుపతి యాదవ్

### ప్రజల గెలుపే నా గెలుపు మమతా తిరుపతి యాదవ్.



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జిల్లా/ధర్మారం** గ్రామ ప్రజల సహకారంతో మంత్రి లక్ష్మణ్ కుమార్ అండ్ దండలతో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలుస్తున్న ఆవుల మమత తిరుపతి యాదవ్ మాట్లాడుతూ..ఉండేడ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మంత్రి లక్ష్మణ్ కుమార్ అండదండలతో గ్రామ అభివృద్ధిలో కృషి చేస్తానని ఉండేడ గ్రామ అభివృద్ధి తన ధ్యేయమని మండలంలో జిల్లాలో బెస్ట్ అవైలబుల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రతి వీధిలో రోడ్డు ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ వల్ల నిర్వాసితులైన ప్రతి 18 సంవత్సరాల నిరుపేద యువతీ యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇప్పించుటకు ముందుంటానని ఎస్సారెస్పీ కెనాల్ నుండి పందిళ్ళ రాజేందర్రెడ్డి పొలం వరకు సిసి రోడ్డు నిర్మిస్తానని చెరువులో నీటిని ఎస్సారెస్పీ కాలువ నుండి చెరువులో నీళ్లు నింపడానికి కృషి చేస్తానని కొత్త రోడ్డు నుండి గోదావరి వరకు రోడ్డు నిర్మాణం చేపడతామని ప్రతి కుటుంబం లో ప్రభుత్వ పరంగా అందవలసిన ప్రతి స్కీములో ఇంప్లిమెంట్ చేయుటకు మంత్రి లక్ష్మణ్ కుమార్ సహాయంతో మీకు అందజేస్తానని ఆవుల మమత తిరుపతి యాదవ్ తెలియజేస్తున్నాను ఉండేడ లో 24 గంటలకు అందుబాటులో ఉండి మీ సమస్యను నా సమస్యగా భావించి మీకు తోడుగా ఉంటానని ప్రమాణం చేస్తున్నాను, మీ అందరి మద్దతు నాకు ఇస్తారని ఉంగరం గుర్తుపై ఓటు వేసి మీలో ఒకడిని గెలిపించుకుంటారని కోరుకుంటున్నాను.

# అంతర్గం మండలంలోని ప్రజలు అభ్యర్థులతో పెద్దపల్లి డీసీపీ సమావేశం

### ఎన్నికల శాంతి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** శుక్రవారం రోజున గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్గాం మండలంలో పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ తో కలిసిముర్మూర్,ఎల్లంపల్లి, గోలివాడ గ్రామాలను సందర్శించి ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ పెద్దపల్లి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలు గ్రామ పెద్దలు, పోటీ అభ్యర్థులు ఎన్నికల సమయంలో పాటించాల్సిన పనులు చేయకూడని పనుల గురించి వివరించారు.ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని, గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని, ముఖ్యంగా చట్టం అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలుగానిసమావేశాలకుగాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా స్పష్టమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అంతర్గా ఏస్సై వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్-17 జాతీయ ఫుట్ బాల్ క్రీడకు అక్షర ఎంపిక

అభినందించి సన్మానించిన కలెక్టర్ బాధావత్ సంతోష్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** జారండ్ రాష్ట్రం రాంచీలో ఈనెల 18వ తేదీన జరిగే అండర్- 17జాతీయ ఫుట్ బాల్ క్రీడకు తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఎంపికైన కల్వకుర్తి ప్రైవేట్ విస్డం పాఠశాల కు చెందిన 9వ తరగతి చదువుతున్న అక్షర ఎంపికయ్యారు. క్రీడాకారిణి అక్షరను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ నాయక్ అభినందించి సన్మానించారు. జాతీయ స్థాయి క్రీడకు ఎంపికైన అక్షరను పాఠశాల యజమాన్యం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సర్పంచ్ గా అవకాశం కల్పించండి అభ్యర్థి ప్రభావతి శ్రీశైలం యాదవ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో ప్రచారం ఆఖరి రోజు కావడంతో గ్రామ సర్పంచ్ బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థి ప్రభావతి శ్రీశైలం ఓటర్లను కలుస్తున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం గ్రామంలో అంబేద్కర్ కూడలి వద్ద సభ నిర్వహించారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడం,తో పాటు ఇంటింటికీ తిరుగుతూ, గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని, గ్రామ సమస్యను పరిష్కరిస్తానని, ప్రజలతో మమేకమై అందుబాటులో ఉంటారననీ అన్నారు.

## మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ నీ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల సర్పంచిగా నూతనంగా గెలుపొందిన మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ నీ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను సన్మానించిన మైనార్టీ పెద్దలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామ మైనార్టీ కి చెందిన 3వ వార్డు సభ్యులు గా నిజాం సర్కార్ , 6 వ వార్డు సభ్యులుగా సికిందర్ నూతనంగా గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా మజీద్ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ చైర్మన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## వెల్దండలో అక్క, బొల్లంపల్లిలో తమ్ముడు విజయం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలో 32 గ్రామపంచాయతీలకు గాను 4 గ్రామ పంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. వెల్దండ సర్పంచిగా మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్, బొల్లం పల్లి సర్పంచ్ గా ప్రసాద్ ఇద్దరు అక్కా తమ్ములు గెలుపొందడం జరిగింది.మిగతా 28 సర్పంచ్ స్థానాల్లో 80 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. అధికార కాంగ్రెస్ పార్టీకి 23, బీఆర్ఎస్ పార్టీ కి 8, స్వతంత్ర అభ్యర్థి 1 సర్పంచ్ పదవులను కైవసం చేసుకున్నారు.

